ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శనివారం 8, ఆగస్టు 2026 www.prajajyothinews.com పేజీలు :10

# 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

## – అక్రమంగా నిల్వ చేసిన వ్యక్తి అరెస్ట్



కరీంనగర్ క్రైం, ఆగస్టు 7, (ప్రజాజ్యోతి): పేద ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ ఉంచిన వ్యక్తిని కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సుమారు 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో శనివారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన శిరిగిరి సాగర్ (27),




# ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు భరోసా

## –రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 7 ప్రజా జ్యోతి: వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరమున్న వరి సాగును మరింత విస్తరించకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లేలా అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగును పెంచకుండా కంది, పెసర, మినుములు,



పప్పుధాన్యాలు, ఆయిల్‌పామ్, కూరగాయలు తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నీటి లభ్యత ఆధారంగా సాగు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

# సుల్తానాబాద్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు

## – నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికీ 50 కోట్లు కేటాయింపు...

## – రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్ ఆగస్టు 7( ప్రజా జ్యోతి )ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే కార్యక్రమంలో శుక్రవారం రోజున ముఖ్యఅ తిథిగా హాజరైన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణ రావు ఈ సంద ర్భంగా ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లా డుతూ...నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం

- రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి
- విస్తృతంగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలి
- ప్రతి నీటి బొట్టును ఒడిసిపెట్టాలి
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి/ఆగస్టు 7, ప్రజా జ్యోతి, హుస్నాబాద్ నియోజకవర్గాన్ని వ్యవసాయం, గ్రామీణ మౌలిక వసతులు, మహిళా సాధికారత, పశు సంవర్ధక రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురు మామిడి మండలంలోని బొమ్మనపల్లిలో రూ.30 లక్షలతో వెటర్నరీ సబ్ సెంటర్, రూ.16 లక్షలతో వివో మహిళా సంఘ భవన

# జోయాలుక్కాస్ షోరూమ్, 2026 ఆగస్టు ‘బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ప్రారంభం



కరీంనగర్ టౌన్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి ) జోయాలుక్కాస్, ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్ ఆగస్టు 7, 2026 నుండి కరీంనగర్‌లోని ఉన్న తమ షోరూంలో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో తెలంగాణ ప్రజలను మంత్రముగ్ధులను చేయనుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన, వజ్రాభరణాలలో నైపుణ్యం, సొబగులు, సరికొత్త ఆవిష్కరణల

# పారమిత వరల్డ్ స్కూల్ లో ఘనంగా హౌస్ ప్రారంభ వేడుకలు



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి)** స్థానిక అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో హౌస్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల డైరెక్టర్ ఈ.ప్రసూన గారు ముఖ్య అతిథిగా హాజరై దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు హౌస్‌ల వారీగా పతాకావిష్కరణ, క్రీడా ప్రమాణ స్వీకారం, ఆకట్టుకునే మార్చ్‌పాస్ట్‌తో వేడుకలను ప్రారంభించారు..అనంతరం హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను గగన్, పృథ్వి, అగ్ని, సూర్య హౌస్‌లుగా విభజించి, ఆయా హౌస్‌లను డైరెక్టర్ ఈ .ప్రసూన గారు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు గగన్, పృథ్వి, అగ్ని, సూర్య హౌస్‌ల విద్యార్థులు తమ తమ హౌస్‌ల థీమ్‌కు అనుగుణంగా దేశభక్తి, ప్రకృతి పరిరక్షణ, శక్తి, విజ్ఞానాభివృద్ధి వంటి సందేశాత్మక అంశాలతో ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలతో అలరించారు. విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయిఈ సందర్భంగా డైరెక్టర్ ఈ.ప్రసూన గారు మాట్లాడుతూ, "హౌస్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే నైపుణ్యం, సేవాభావం, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయి. గత 30 సంవత్సరాల కు పైగా పారమిత పాఠశాలల్లో ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని. ప్రతి విద్యార్థి తన హౌస్ గౌరవాన్ని నిలబెట్టేలా విద్యా, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి" అని సూచించారు.పారమిత ప్రిన్సిపాల్ శ్రీకర్ మాట్లాడుతూ పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, అలాగే ప్రతి హౌస్‌కు కెప్టెన్, వైస్ కెప్టెన్, అసెంబ్లీ కెప్టెన్, జజూ కెప్టెన్, స్పోర్ట్స్ కెప్టెన్‌లను ఎన్నికల ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నాయకత్వ బృందాల ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యా, క్రీడా, సాంస్కృతిక, సహపాఠ్య కార్యక్రమాల్లో సంవత్సరం పొడవునా పరస్పరం పోటీపడుతూ ప్రతిభను చాటుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్,సమన్వయ కర్త దీప్తి రాణి హౌస్ కన్వీనర్ కె. శ్రీనివాస్, పీ.ఈ.టీలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆదర్శ పాఠశాల లో ఘనంగా బోనాల వేడుకలు.



**గంభీరావుపేట ఆగస్టు 7 (ప్రజా జ్యోతి);**గంభీరావు పేట మండలం దమ్మన్నపేట తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు గజ సింగవరం పాఠశాల లో బోనాల సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడేలా విద్యార్థులు ఉపాధ్యాయులు బోనాలు ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. ఏడవ తరగతి విద్యార్థుల పోతురాజు వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల ప్రాంగణం లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు బోనాల పండగ విశిష్టతను వివరిస్తూ పాటలు, నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమంలో గజ సింగవరం సర్పంచ్ ఉమా రెడ్డి విమల శంకర్ రెడ్డి, దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి జగదాంబతండ సర్పంచ్ రమేష్, పాఠశాల ప్రిన్సిపల్ ఏ. శ్రీలత, ఉపాధ్యాయులు సుమలత, బాబుజాన్, శ్రీనివాస్, అలనాజ్ అంజుమ్, చంద్రశేఖర్, రేణుక, అబ్దుల్ రవూఫ్, సుహాసిని పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎన్‌తో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెరగాలి

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**




**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 7: ప్రజా జ్యోతి:** ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 180 ఎఫ్ఎల్ఎన్ కాంపిటెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం అంచనా వేసి, అవసరమైన మేరకు బోధనా వ్యూహాలను మార్చాలని సూచించారు.ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షిస్తూ ప్రతి విద్యార్థి పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు తరచూ పాఠశాలలను సందర్శించి అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద, ఏఎంఓ డా. పి.ఎం. షేక్, డీఆర్‌పీలు, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, 180 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రజా వ్యతిరేక పాలన పై ఉద్యమించాలి

**–సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర విజయవంతం చేయాలి**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**




**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 7 ప్రజా జ్యోతి;** బిజెపి ప్రజా వ్యతిరేక పాలన పై ఉద్యమించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 10నుండి 13 వరకు పెద్దపెల్లి జిల్లాలో తలపెట్టిన ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న నయా ఫాసిస్టు విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలంతా సంఘటితం కావాలని, ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ తిరోగమన విధానాలతో దేశ సామాజిక రాజకీయ ఆర్థిక పరిస్థితులు నిత్యము దిగజారుతున్నాయని, భారతదేశ చరిత్రలోనే అత్యంత ప్రజా వ్యతిరేక కార్పొరేట్ సామ్రాజ్యవాద అనుకూల మతతత్వ నిరంకుశ అవినీతి బాహ్యమైన పరిపాలనను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని, ధరల పెరుగులను అరికట్టడంలో, ద్రవ్యోల్బణం నియంత్రణలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని, బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు ఆగస్టు 6 నుండి 14 వరకు ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నదనీ, అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో ఆగస్టు 10 న సుల్తానాబాద్ లో ప్రారంభం అయి 13 నా గోదావరిఖని లో ముగుస్తుందని అన్నారు. సెప్టెంబర్ 1 న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహించే బద్లావు జరూరి, హై చలో ఢిల్లీ ర్యాలీ విజయవంతం చేయాలని, సిపిఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని ప్రతీ మండల కేంద్రం మరియు ప్రతీ గ్రామం వరకు ఈ నెల 10 వ తేదీ నుండి 13వ తేదీ వరకు ప్రజా చైతన్య ను విజయవంతం చేయాలని సిపిఐ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోసిక మోహన్. గౌతమ్ గోవర్ధన్. జిల్లా సమితి సభ్యులు ఆరెపల్లి మానస్ కుమార్. పూసాలా రమేష్. లతో పాటు పెర్క శివ. కుక్క రవి. కల్లేపల్లి శంకర్. బొంకూరి ఎల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

# జైల్ భరో'ను జయప్రదం చేయాలి:

**– ప్రజాసంఘాల పిలుపు**

**కరీంనగర్, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా, రైతు, కార్మిక, కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న నిర్వహించనున్న దేశవ్యాప్త 'జైల్ భరో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పునూటి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుంకర సంపత్ పిలుపునిచ్చారు.శుక్రవారం కరీంనగర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో ప్రజాసంఘాల జిల్లా అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల




మేరకు పంటలకు గిట్టుబాటు ధర, రుణ విమోచన చట్టం అమలు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు, నూతన విత్తన చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. రైతు ఉద్యమాల ఒత్తిడితో ఉపసంహరించుకున్న మూడు వ్యవసాయ చట్టాలను మరో రూపంలో అమలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రం కేటాయించే నిధులను తగ్గిస్తూ పథకాన్ని బలహీనపరుస్తోందని, కార్మికుల హక్కులను దెబ్బతీసేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని నాయకులు విమర్శించారు. ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 10న జరిగే 'జైల్ భరో' కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి జి. బీమా సాహెబ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సూర్య, జిల్లా కార్యదర్శి డి. నరేష్ పటేల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, మహిళా సంఘం టౌన్ కార్యదర్శి రోజా తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ఇల్లు కూలిన వారిని పరామర్శ

– ప్రధాన కార్యదర్శి గిరిధర్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట జూలై 7 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోడకూలి ఇల్లు కూలిన వారిని మిరియాల్కర్ కార్ లింగు భాయ్ కారం వినోదల ప్రహరీ గోడ ఇల్లు కూలిపోయాయని ఈ సంఘటన తెలుసుకొని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి మరియు జిపిఓ రజిని పరామర్శించి పరిశీలించారు. వారికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం రాములు చీట్ని బాబు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోనాల పండుగ



**ఇల్లంతకుంట ఆగస్టు 7(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి అధ్యక్షతన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను శుక్రవారం రోజు అత్యంత వైభవంగా నిర్వహించారు. బోనాలతో విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించారు. విద్యార్థులు పోతురాజు వేషధారణ, జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కూడా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అనిత విక్రం ఉపాధ్యాయులు, తూముకుంట నరేందర్ రెడ్డి, శ్రీను, ఆనంద్, శ్రీనివాస్ దావీదు, సురేష్ ,సంజీవ్, వార్డు సభ్యులు రమేష్, వైష్ణవి, దివ్య ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విధానాల వల్లే శ్రమదోపిడి

**చొప్పదండి ,ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ఆర్థిక, శ్రమదోపిడి జరుగుతున్నదని జిల్లా పవర్ లూమ్ కార్మిక సంఘం అధ్యక్షుడు మారంపల్లి నాగభూషణం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పనికి తగ్గ వేతనాలు లేక పోవడం, నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటడం వల్ల చేనేత పవర్ లూమ్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు చేనేత కార్మికులకు తగిన వేతనాలు, పని భద్రత కల్పించకపోవడంతో ఆకలి చావులు, ఆత్మహత్యలు వంటి విషాదకర ఘటనలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని చెప్పారు. 50 సంవత్సరాల నిండిన కార్మికులకు నెలవారి పెన్షన్ ఇవ్వాలని, ఇండ్లు లేని కార్మికులకు ఇల్లు లేదా ఇంటి స్థలము కేటాయించాలని,చేనేత సహకార సంఘాల్లో ప్రతీ కార్మికునికి వాటా ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రభుత్వాలే పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని, కార్మిక పిల్లలకు మెరుగైన విద్య అందించాలని కోరారు..

# ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు భరోసా

– రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 7 ప్రజా జ్యోతి:** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరమున్న వరి సాగును మరింత విస్తరించకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లేలా అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగును పెంచకుండా కంది, పెసర, మినుములు, పప్పుధాన్యాలు, ఆయిల్‌పామ్, కూరగాయలు తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నీటి లభ్యత ఆధారంగా సాగు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ పంటల వైవిధ్యీకరణను వేగవంతం చేసి, వరి సాగు విస్తీర్ణాన్ని ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని సూచించారు. వనమహోత్సవం, ఇంకుడు గుంతల నిర్మాణం, చేయూత పెన్షన్లు తదితర కార్యక్రమాలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలోని 1.05 కోట్ల కుటుంబాలకు తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి కార్డులు అందేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో కొత్త రేషన్ కార్డులు జారీ కాలేదని, ప్రస్తుతం 16 లక్షలకు పైగా కొత్త కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. మండల ప్రజావాణిని ప్రతి వారం తప్పనిసరిగా నిర్వహించి ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని, పాఠశాల యూనిఫాం కుట్టు పనులను సైతం నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ, పౌరసరఫరాలు, గ్రామీణాభివృద్ధి, విద్య, నీటిపారుదల తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గల్ఫ్‌లో మృతి చెందిన దొబ్బల దాస్ కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా కోరిన ప్రభుత్వ విప్

**కోనరావుపేట, ఆగస్టు.7(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన దొబ్బల దాస్,అలియాస్ దేవదాస్ గల్ఫ్ దేశమైన రియాద్‌లో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు తెలంగాణ శాసనసభ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్‌కు లేఖ రాశారు. దొబ్బల దాస్, ఉపాధి కోసం రియాద్‌కు వెళ్లగా రెండు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలను లేఖలో పేర్కొన్నారు. కుటుంబ పోషణ బాధ్యతను ఒక్కరే నిర్వహిస్తున్న దొబ్బల దాస్, మృతితో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు. 2024 సెప్టెంబర్ 16న జారీ చేసిన జి.ఓ. ఎంఎస్. నెం. 205 ప్రకారం జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం (ఎక్స్‌గ్రేషియా) అందించే నిబంధన ఉందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నిబంధనల ప్రకారం దివంగత దొబ్బల దాస్, కుటుంబానికి రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ఎంతో ఉపశమనం కలిగిస్తుందని, వారి ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు దోహదపడుతుందని లేఖలో పేర్కొన్నారు.

## చింతల శ్రీను తనయుడు రాజు జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు



**సుల్తానాబాద్, ఆగస్టు 7: (ప్రజా జ్యోతి)** సమాజ సేవే చిరస్మరణీయమైన నివాళి అని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీకి చెందిన కీర్తిశేషులు రాజు జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 8వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు మాట్లాడుతూ కీర్తిశేషులు రాజు సేవా భావాన్ని స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం, వృద్ధులను ఆదరించడం వంటి కార్యక్రమాలు సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, కీర్తిశేషులు రాజు ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి ఏడాది ఆయన జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చిలుక రాజేశం, సంపత్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు ఉన్నారు

# హై లెవెల్ వంతెన త్వరితగతిన పూర్తి చేయాలి...

## – బిజెపి నాయకులు



గంభీరావుపేట ఆగస్టు 7 (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం గంభీరావుపేట టు లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతం చేయాలని వేగవంతం చేసి ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నీటిలో (జల దీక్ష) నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే కేటీ రామారావు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం అంటూ ర్యాలీలు పాలాభిషేకాలు చేయించుకొని ఉన్న పాత బ్రిడ్జిని కూలగొట్టి ప్రతి వర్షాకాలానికి ప్రయాణికులకు రైతులకు వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. ఇక్కడి ఓట్లతో గెలుపొంది ఏనాడు కూడా బ్రిడ్జి నిర్మాణం పనులపై గాని ప్రజా సమస్యలపై గాని సమీక్ష నిర్వహించకుండా రాష్ట్రం మీద పడి ఊరేగుతున్నాడని ఎద్దేవా చేశారు. రానున్న రోజులలో కేటీఆర్ గారికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణం పై ఎటువంటి పురోగతి సాధించకపోవడంతో వర్ష ప్రభావం వల్ల ఎగువ మానేరు కు జలకల రావడంతో ప్రభుత్వ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదో సాధించినట్టుగా ఎగువ మానేరును సందర్శించారు తప్ప, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు పరిశీలించకుండా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న పట్టించుకోకుండా ఎగువ మానేరుకు వచ్చి తప్ప ప్రజలకు ఇబ్బంది కలుగుతున్న ఐ లవ్ యు పనులు కళ్ళు ఉండి చూడలేని కాబోతులు అని పేర్కొన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం , అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతం చేసే ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ ఉపాధ్యక్షులు నర్సింలు కార్యదర్శులు రాజు స్వామి నాయకులు పత్తి స్వామి బండ దేవయ్య నాగరాజ్ గౌడ్ సర్వోత్తమ్ శ్రీనివాస్ తిరుపతి లింగం శ్రీనివాస్ చారి శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ ప్రసాద్ రమేష్ శంకర్ రాజు శ్రీధర్ గౌడ్ రాజు నవీన్ ఎల్లం స్వామి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలి

## – పద్మశాలి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల రామ్మూర్తి, అయిల రమేష్



సుల్తానాబాద్ ఆగస్టు 07 :( ప్రజా జ్యోతి) విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల రామ్మూర్తి అయిల రమేష్ లు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కీర్తిశేషులు పెగడ చందు జయంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు పెగడ శారద ఐలయ్య, పరశురాములు లు జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు సాయిల్ మహేందర్ పదవ తరగతి విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెగడ చందు అకాల మృతి చెందడంతో వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం చందు పేరుమీద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు వారి కుటుంబ సభ్యులు చేపట్టడం అభినందనీయమని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని లక్ష్యంతో సేవా కార్యక్రమాలు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు

## – నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ? 50 కోట్లు కేటాయింపు...

## – రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్ ఆగస్టు 7( ప్రజా జ్యోతి )ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో శుక్రవారం రోజున ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సుల్తానాబాద్ లో నెలకొల్పుతున్నట్టు చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇది ప్రారంభమవు తుంద న్నారు. ఉన్నత స్థాయి విద్యా ప్రమాణాలతో నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఇందులో విద్యా భ్యాసం ఉంటుందన్నారు. జూనియర్ కాలేజ్ విద్యార్థులకు ప్రభుత్వ ప్రకారం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారం భిస్తున్నట్లు చెప్పారు. సుల్తానాబాద్ ప్రభుత్వ కాలేజీలో చదివిన వారు



ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. తాను కూడా ఇదే కళాశాలలో చదవడం గర్వంగా ఉంద న్నారు. పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తు న్నట్లు తెలిపారు. కాలేజీని మంచి ఫలితాలతో క్రమశిక్షణతో నడుపుతు న్న ప్రిన్సిపాల్ ను, అధ్యాపకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,బిరుదు కృష్ణ,జిల్లా లైబ్రరీ చైర్మన్, అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్,పుష్పలత కమిషనర్, కౌన్సిలర్ చింతల రాజు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు , స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ మరియు కాంగ్రెస్ నాయకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొమండ్లపల్లి జంక్షన్‌లో డివైడర్ ఏర్పాటు చేయాలి



సుల్తానాబాద్: ఆగస్టు 7( ప్రజా జ్యోతి ) మండలంలోని నీరుకుల్లా గ్రామపంచాయతీ పరిధిలోని కొమండ్లపల్లి--కాట్నపల్లి జంక్షన్ వద్ద తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అక్కడ డివైడర్ ఏర్పాటు చేయాలని నీరుకుల్లా గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. తీర్మానం ప్రతులను సుల్తానాబాద్ సీఐతో పాటు సంబంధిత రహదారులు, జాతీయ రహదారి శాఖ అధికారులకు అందజేసింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాంపల్లి సతీష్ మాట్లాడుతూ, కొమండ్లపల్లి గ్రామం నుంచి కాట్నపల్లి వైపు వెళ్లే జంక్షన్ ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ప్రధాన రహదారిపై వేగంగా ప్రయాణించే వాహనాల కారణంగా తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు జంక్షన్ వద్ద డివైడర్ ఏర్పాటు అత్యవసరమని పేర్కొన్నారు. డివైడర్ ఏర్పాటు చేస్తే వాహనాల రాకపోకలు క్రమబద్ధీకరించబడటంతో పాటు ప్రమాదాలను గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలిస్తున్నారని, త్వరలోనే చర్యలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బిజెపి హటావో దేశ్ బచావో కరపత్రం ఆవిష్కరణ



గంభీరావుపేట ఆగస్టు 7 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బిజెపి హటావో దేశ్ బచావో కరపత్రం శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మానేరు పరిరక్షణ కమిటీ కన్వీనర్– గుంటి వేణు, మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 14 న ఎగువ మానేరుకు చాడ వెంకటరెడ్డి సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే వస్తున్నారు. కాబట్టి ప్రజలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు– చెన్నమనేని పురుషోత్తం రావు, భూస వేణు. మార్వాడి సుదర్శన్ (డిఎల్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) జాతీయ మాలల ఐక్య వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం నాయకులు ఈబాదుల్లా ఖాన్ ఎర్ర మల్లయ్య సిపిఐ నాయకులు దోసల వెంకటేష్ నాందేడ్ మనోజ్ కుమార్ బరిగెల బిక్షపతి పాల్గొన్నారు.

## భావుసాయిపేట లో గంగమ్మ బోనాలు



కోనరావుపేట, ఆగస్టు . 7 ( ప్ర జా జ్యో తి ) కోనరావుపేట మండలం బావుసాయిపేట (రామన్న పల్లె) గ్రామంలో కురుమ యాదవ్ మరియు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను సమర్పించగా గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల సభ్యులు నక్క కుంటయ్య, సంబు శ్రీనివాస్, భర్కం రమేష్,నక్క పెద్ద ఎల్లయ్య, కర్నాల చిన్నబాబు, కర్ణాల కృష్ణస్వామి,శ్రీనివాస ,రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి. శ్రీధర్,ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తలసమావేశం



**వేములవాడ,ఆగస్టు,7:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని స్థానిక పద్మ శాలి భవన్లో రాపల్లి. శ్రీధర్, అధ్య క్షతన నిర్వహించిన సమావేశంలో,రాష్ట్ర,జిల్లా,శాఖల ఆదేశాల మేరకు ప్రతినెల నిర్వ హించాల్సిన కార్యకర్తల సమావేశం ని ర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రానున్న 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్స వం సందర్భంగా ప్రతి ఒక్కరూ జాతీయ భావం పెంపొందిస్తూ ప్రతి ఇంటి పై జాతీయజెండాను ఎగవిప్పరించాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి చ్చేసినలింగంపల్లి. శంకర్, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన నుంచి ప్రతి భారతీయుడు లో దేశభక్తి పెంచే విధం గా నిర్వహిస్తున్న హర్ గర్ తిరంగా కార్యక్రమం లో ప్రతి ఒక్క బీజేపీ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, బీజేపీ కార్యకర్తలు ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. వేములవాడలో తిరంగా యాత్ర పెద్ద ఎత్తున పట్టణ ప్రజలను మమేకం చేసే నిర్వహించాలని అన్నారు.కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి. సం జయ్,ఆఫీస్ఇంచార్జ్, గొల్లపెల్లి. నీరజ్ తో కూడిన బృం దం విచ్చేసి సోషల్ మీడి యా పై సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు, కోలా. కృష్ణా స్వామి, జిల్లా నాయకులు, రేగుల. మల్లికార్జున్, పిన్నింటి. హనుమండ్లు ,వాసం. మల్లేశం, గుడిసె. మనోజ్,నామాల. శేఖర్ ,పట్టణ కమిటీ సభ్యులు, వివేక్ రెడ్డి, కటకం. శ్రీనివాస్,జవ్వాజి. శేఖర్, సగ్గు. రాహుల్,లాలా. శేఖర్, నేరెళ్ల. కిరణ్, సాయి కృష్ణ, అన్నం. నరసయ్య,తదితరులు పాల్గొ న్నారు

## ఆషాడ మాసంలో. గోరింటాకుపెట్టుకోవడం. హిందువుల్లో ఒక సంప్రదాయం.

### వాసవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జక్కుల కుమారస్వామి



**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం హిందూ సంప్రదాయాల్లో ఒక ప్రత్యేకమైన ఆచారంగా భావిస్తారని వాసవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జక్కుల కుమారస్వామి అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల తమ కళాశాలలో. శుక్రవారం రోజున విద్యార్థినిలు. గోరింటాకు పెట్టుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల. లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని. ఇంట్లో సుఖసంతోషాలు ఐశ్వర్యం పెరుగుతుందని. వెనుకటి పెద్దలు అనుకుంటారని వారు పేర్కొన్నారు .అంతే కాకుండా ఆకు ఔషధంగా పనిచేస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్. మెరుగు కోమల ఉపాధ్యాయులు. మానస. శిరీష. వరలక్ష్మి .అరవింద్ .రాజు. విద్యార్థినీలు. తదితరులు. పాల్గొన్నారు.

## సాహిత్యంలోస్వాతంత్రకాంక్షరగిలించినవిశ్వకవి.రవీంద్రనాథ్ ఠాగూర్

### – రాజారత్నం, కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయుడు



**వేములవాడ,ఆగస్టు,7 :ప్రజాజ్యోతి.** సాహిత్యంలో నోబెల్ బహుమతి పొందిన తొలి ఆసియా వాసి, జాతీయ గీత సృష్టికర్త, గీతాంజలి రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ 85వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాజారత్నం మాట్లాడుతూ " నోబెల్ బహుమతి అందుకున్న తొలి ఆసియా వాసిగా గుర్తింపు పొందిన రవీంద్రనాథ్ ఠాగూర్ తాను బెంగాలీ భాషలో రాసిన భక్తి గీతాలను ఆంగ్లంలోనికి అనువదించి గీతాంజలి అని పేరు పెట్టారని, దేశ స్వాతంత్ర సంగ్రామంలో ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా పోరాటం చేశారని, కొందరు బ్రిటిషర్లపై తిరగబడి పోరాటం చేస్తే, మాతృభూమికి దాస్యవిముక్తి కలిగించడానికి మరికొందరు తమ రచనలు, కవితలు ద్వారా ప్రజల్లో స్వాతంత్ర కాంక్షను రగిలించారని, అటువంటి కోవకు చెందిన వ్యక్తుల్లో రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకరని, ఠాగూర్ దేశభక్తి గేయాలతో ప్రజల్లో చైతన్యం రగిలించాడని, ఠాగూర్ 1861 మే 7న బెంగాల్ లోని కలకత్తాలో దేవేంద్రనాథ్, శారదాదేవి దంపతులకు జన్మించారని, బడికి వెళ్లడం ఇష్టం లేక ఇంట్లోనే ఉపాధ్యాయుల ద్వారా ఠాగూర్ విద్యను అభ్యసించారని, చిన్నతనం నుంచే కవిత్వం, రచనలపై మక్కువతో ఎనిమిదేళ్ళకే మొదటి కవిత రాశారని, 1913లో ఠాగూర్ రాసిన 'గీతాంజలి' కావ్యానికి నోబెల్ బహుమతి వచ్చిందని, సాహిత్యంలో నోబెల్ బహుమతి పొందిన తొలి ఆసియా వాసిగా ఠాగూర్ చరిత్ర సృష్టించారని, విశ్వకవి బిరుదుతో సాహిత్య ప్రపంచంలో స్థిరస్థాయిగా నిలిచారని, భారతదేశ జాతీయగీతమైన 'జనగణమన' పాటను, బంగ్లాదేశ్ జాతీయగీతం 'అమర్ సోనార్ బంగ్లా' కూడా ఆయనే రచించారని, ప్రకృతి ఒడిలో విద్యను అందించాలనే ఉద్దేశంతో శాంతినికేతన్ లో ,'విశ్వభారతి విద్యాలయం' స్థాపించారని, జలియన్ వాలా బాగ్ దురంతాన్ని నిరసిస్తూ బ్రిటిష్ వారు ఇచ్చిన 'నైట్ హుడ్ 'బిరుదును తృణప్రాయంగా తిరస్కరించారని, ఆయన రాసిన 'గీతాంజలి' ప్రపంచ ప్రసిద్ధి చెందినదని, అనేక నవలలు, నాటకాలు, చిన్న కథలు మరియు 2000 పైగా పాటలను రచించారని, తన జీవిత చివరి దశలో చక్కని చిత్రలేఖనాలు కూడా చేశారని,ఠాగూర్ ను ప్రేమగా 'విశ్వకవి' అని పిలుస్తారని,ఠాగూర్ ఆగస్టు 7, 1941 న తుదిశ్వాస విడిచారని, ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహాకవి సాహిత్య వారసత్వాన్ని స్మరించుకుందామని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, సి ఆర్ పి నగేష్, ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు విమలక్క సేవలు స్ఫూర్తిదాయకం...



### – కరీంనగర్ లో ఘనంగా విమలక్క జన్మదిన వేడుకలు...

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 7( ప్రజాజ్యోతి )**అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ (టఫ్) చైర్పర్సన్, తెలంగాణ ఉద్యమ గాయని, తెలంగాణ గాన కోకిల, బహుజన బతుకమ్మ కామ్రేడ్ విమలక్క జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ నగరంలోని వీబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం టఫ్ కరీంనగర్ జిల్లా పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు బొల్లం లింగమూర్తి, బిజిగిరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టఫ్ జిల్లా పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు బొల్లం లింగమూర్తి, బిజిగిరి నవీన్ కుమార్ మాట్లాడుతూ విమలక్కతెలంగాణ ఉద్యమ సమయంలో తన ఆట, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతూ, ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో విమలక్క కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజా ఉద్యమాలతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారని పేర్కొన్నారు. తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ను ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కులాలు, మతాలు, వర్గాలను కలుపుకొని ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని విమలక్క నిరంతరం ప్రజలకు పిలుపునిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బడుగు, బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికీ విమలక్క నిరంతరం ప్రజల్లో ఉంటూ పోరాటాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా విమలక్క చేస్తున్న పోరాటాలు అభినందనీయమని, ఆమె చేపడుతున్న ప్రజా ఉద్యమాల్లో తాము భాగస్వాములు కావడం అదృష్టంగా భావిస్తున్నామని టఫ్ నాయకులు పేర్కొన్నారు. విమలక్క ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో మరింతకాలం ప్రజలకు అందుబాటులో ఉండి బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లె నారాయణ గౌడ్, సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తన్న, ఉద్యమకాల ఫోరం కరీంనగర్ అధ్యక్షుడు గౌడిశాల రమేష్ గౌడ్, కుల సంఘాల జేఏసీ కరీంనగర్ అధ్యక్షుడు లింగంపల్లి సత్యనారాయణ, రజక సంఘం అధ్యక్షుడు పూసాల సంపత్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజానగర్ మల్లారం,గ్రామం పాఠ శాలలో ఆషాఢమాస బోనాలు



వేములవాడ,ఆగస్టు,7:ప్రజాజ్యోతి. ఆషాఢమాసంలో జరుపుకునే బోనాల పండుగను పాఠశాలలో ఎంతో భక్తి శ్ర ద్ధలతో, వైభ వంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులు, పూలతో అందంగా అలం కరించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తు లు ధరించి వేడుకల్లో ఉత్సా హంగా పాల్గొన్నారు. విద్యార్థినులు పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనాలను తలపై మో సుకుని భక్తిపూర్వకంగా ఊరేగింపు ని ర్వహించారు. పోతురాజు వేషధారణలో విద్యార్థులు సంప్రదాయ నృత్యా లు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి ఉపాధ్యాయులు,రాజు,వకుళ విద్యా ర్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాటలు, నృత్యాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు బోనాల పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాల వి లువను తెలుసుకొని, వాటిని పరిరక్షిం చాల్సిన అవసరాన్ని గ్రహించారు. ఈ వేడుక పాఠశాలలో ఆనందోత్సా హాల మధ్య విజయవంతంగా ముగిసింది.

# 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

## – అక్రమంగా నిల్వ చేసిన వ్యక్తి అరెస్ట్



కరీంనగర్ క్రైం, ఆగస్టు 7, (ప్రజాజ్యోతి): పేద ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ ఉంచిన వ్యక్తిని కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సుమారు 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో శనివారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన శిరిగిరి సాగర్ (27), తండ్రి లక్ష్మరాజం తన ఇంట్లో ప్లాస్టిక్ సంచుల్లో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. పోలీసులు చేరుకోగానే పరారయ్యేందుకు ప్రయత్నించిన సాగర్‌ను వెంటనే అదుపులోకి తీసుకున్నారు. విచారణలో సాగర్ కొంతకాలంగా గ్రామాలు, పరిసర ప్రాంతాల్లో పేదల నుంచి తక్కువ ధరకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి,ఇంటి వద్ద నిల్వ ఉంచుతున్నట్లు వెల్లడైనట్లు తెలిపారు. అనంతరం సమీపంలోని ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కూలీలు,పౌల్ట్రీ ఫార్ములకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. నిందితుడి ఇంట్లో తనిఖీలు నిర్వహించగా సుమారు 37 సంచుల్లో 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లభించింది. పంచాయతీదారుల సమక్షంలో బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు సిఐ తెలిపారు.

# పోతుగల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు



ముస్తాబాద్, ఆగస్టు 7 ( ప్రజా జ్యోతి ):రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా, అత్యంత కోలాహలంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలను ఘనంగా జరిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేష్మ, ఉపాధ్యాయుడు అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ వేడుకలకు పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, ముస్తాబాద్ తహసీల్దార్ ఫారూఖ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి నరసయ్య, గల్ఫ్ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల బోనాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పోతురాజుల వేషధారణలు, సంప్రదాయ నృత్యాలు, భక్తి గీతాలతో పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. తెలంగాణ జానపద సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి వేడుకలు ఎంతో ఉపయోగపడతాయని అతిథులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, పాఠశాల సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# చెక్కపల్లి,పాఠశాలలో,ఆషాడ మాస బోనాల పండుగ



వేములవాడ,ఆగస్టు,7:ప్రజాజ్యోతి. ఆషాడమాసంసందర్భంగా శు క్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలచెక్కపల్లిలో ప్రధానోపాధ్యాయులు ,లోకినీ . కిషన్ఆధ్వర్యంలోఘనంగాబోనాల పండుగనునిర్వహించడం జరిగింది. చెక్కపల్లి,అచ్చన్నపల్లి ,ఎదురు గట్ల,కొండన్నపేట,గ్రామలవిద్యార్థినీ,విద్యార్థులతల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,బోనాలపండుగ లోపాల్గొనిచెక్కపల్లిలోనిపోచమ్మఅవ మ్మవారికి,ఎల్లమ్మఅమ్మవారికి,పెద్దమ్మఅమ్మవారికిబోనాలమొక్కులు చెల్లించడం జ రిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యా యులు, లోకిని. కిషన్, విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయ బృందం,శ్రీధరా చారి,దూస. సంతోష్,రేపాక. రవి ,కొట్టే. రాజు , పెంట. సురేష్ ,అజయ్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

# ప్రభుత్వం నిర్లక్ష్యం.. పేద విద్యార్థులకు శాపం

## మంద వంశీకృష్ణ ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



ఇల్లంతకుంట ఆగస్టు 7(ప్రజా జ్యోతి) ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రవేట్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పేద మధ్యతరగతి విద్యార్థులు డిగ్రీ విద్యకు దూరమవుతున్నరని ఏ బి వి పి రాష్ట కార్యవర్గ సభ్యుడు మంద వంశీకృష్ణ శుక్రవారం రోజు రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో . పేర్కొన్నారు ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 13 వేల కోట్ల ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని . ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాము. మూతపడ్డ డిగ్రీ కళాశాల లను తెరిపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదనీ పేద,మధ్యతరగతి విద్యార్థులకు డిగ్రీ విద్యను అందించాల్సిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలనీ ప్రభుత్వం వైఖరి వల్ల ప్రైవేట్ కళాశాల లెక్చరర్లు రోడ్డు మీద పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు

# జిల్లా బిజెపి అధ్యక్షునికి సన్మానం



చొప్పదండి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి): జిల్లా బిజెపి నూతన అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన సాయిని మల్లేశం ను జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బత్తుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ అంచలంచలుగా ఎదిగిన తనను పార్టీ గుర్తించి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పార్టీని జిల్లాలో బలోపేతం చేస్తానని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, ప్రజా సమస్యలపై పోరాడుతానని తెలిపారు. తనను ఈ పదవికి ఎంపిక చేసిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భామండ్ల రాజు, లింగంపల్లి కళ్యాణ్, కాగిత సాయి, మాచర్ల శశి కుమార్, ఎడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కేంద్రాలను సందర్శించిన శ్రీ ప్రగతి విద్యార్థులు



రామడుగు, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రామడుగు మండలంలోని శ్రీ ప్రగతి హై స్కూల్ 5వ తరగతి విద్యార్థులు గోపాల్ రావు పేట గ్రామంలోని చేనేత పవర్ లూమ్ కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా వస్త్రాల తయారీ ప్రక్రియను, నూలు నుంచి వస్త్రం తయారయ్యే ప్రతి దశను పరిశీలించారు. అలాగే చేనేత దినోత్సవం పురస్కరించుకొని చేనేత కార్మికులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ విద్య విహారం తో విద్యార్థులు ప్రత్యక్ష అనుభవంతో ఎన్నో కొత్త విషయాలను తెలుసుకున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నేరెళ్ల అజయ్, పద్మ, పద్మశాలి యువజన సంఘం సభ్యులు కొలిపాక కమలాకర్ పాల్గొన్నారు.

## మొలంగూర్ లో నిరుపేదల కోసం పాటుపడుతున్న జన సమితి జిల్లా అధ్యక్షుడు మోరే గణేష్.



శంకరపట్నం.ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో జన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మోరే గణేష్ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసిన తెలంగాణ జన సమితి పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్ మొలంగ్గురీర్ ప్రభుత్వ భూముల గురించి మరియు మొలంగూరు ఖిల్లా పర్యటక కేంద్రం గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మొలంగూరు ప్రభుత్వ భూములలో గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల స్థలాల కింద స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు అదేవిధంగా ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన మొలంగూర్ ఖిల్లాను భూ అక్రమ దారుల నుండి కాపాడి పర్యటక కేంద్రంగా అభివృద్ధి పరిచినట్లయితే అతి పెద్ద సందర్శక స్థలంగా అభివృద్ధి చెందుతుందని మొలంగూర్ జిల్లా చరిత్రకు సంబంధించి పూర్తి వివరాలను అందించిడం జరిగింది గ్రామస్తులు యువకులు మోర గణేష్ చొరవను స్వాగతించారు పర్యట కేంద్రంగా అభివృద్ధి చెందితే శంకరపట్నం మండలానికి మంచి గుర్తింపు వస్తుందని ఆశీర్వదిస్తున్నారు

## హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం

- రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి
- విస్తృతంగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలి
- ప్రతి నీటి బొట్టును ఒడిసిపెట్టాలి
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి/ఆగస్టు 7, ప్రజా జ్యోతి, హుస్నాబాద్ నియోజకవర్గాన్ని వ్యవసాయం, గ్రామీణ మౌలిక వసతులు, మహిళా సాధికారత, పశు సంవర్ధక రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లిలో రూ. 30 లక్షలతో వెటర్నరీ సబ్ సెంటర్, రూ. 16 లక్షలతో వివో మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో రూ. 20 లక్షలతో ప్రాథమిక పశువైద్య కేంద్రానికి అదనపు గదులు, మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...రైతులు అధిక ఆదాయం ఇచ్చే పంటల వైపు మళ్లాలని సూచించిన మంత్రి, సమీపంలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉన్నందున ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు. చిగురుమామిడి మండలం లో ఆయిల్ పామ్ విస్తరణకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో ఆరుతడి పంటలను కూడా విస్తృతంగా సాగు చేయాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణ కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు, వ్యవసాయ భూముల్లో ఇంజెక్షన్ బోర్లు ఏర్పాటు చేసుకోవాలని, జలసిరి కార్యక్రమాన్ని రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని మంత్రి కోరారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, బస్సులు, పెట్రోల్ బంకులు వంటి అనేక ఉపాధి అవకాశాలను మహిళా సంఘాలకు అందిస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గ్రామాల మధ్య రహదారి అనుసంధానం, 29 వంతెనల నిర్మాణానికి రూ. 33 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందుర్తి--ములకనూరు వంతెనలు త్వరలో పూర్తవుతాయని, కరీంనగర్ ఫోర్‌లైన్ రోడ్డు పనులు వేగవంతమవుతున్నాయని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా కొనసాగుతోందని, త్వరలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలకే ప్రాధాన్యం ఇస్తూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ఆర్డీవోలు షర్మిల, జల కుమారి జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ ప్రజాప్రతినిధులు, సర్పంచ్, అకవరం భవాని, వివిధ గ్రామాల సర్పంచులు,రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గోదావరిఖనికి చెందిన ద్విచక్రవాహనదారుడు దుర్మరణం..

### -ఆగి ఉన్న వాహనానికి ఢీకొని తండ్రి మృతి కుమారుని కి గాయాలు..



ముత్తారం ఆగస్టు, 07 (ప్రజా జ్యోతి) ఆగివున్న డిసిఎమ్ వ్యాన్ ను డి కొని గోదావరిఖని నివాసి దాడి రాజేందర్ (65) రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముత్తారంలో నిర్మాణ పనులు పూర్తిచేసుకుని ముత్తారం నుండి గోదావరిఖనికి పనులు ముగించుకొని ఇంటికి ద్విచక్ర వాహనంపై తిరిగి వెళ్తున్న రాజేందర్ శ్రీనివాస్ హోటల్ ముందు రోడ్డు పక్కన నిలిపి ఉన్న డీసీఎం వ్యాన్ ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. డీసీఎం వ్యాన్ డ్రైవర్ హోటల్‌లో అన్నం తినేందుకు వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపి వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. మృతుడు నిర్మాణ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న రాజేందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాధిత కుటుంబం కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది సంఘటన స్థలానికి ముత్తారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## జోయాలుక్కాస్ షోరూమ్, 2026 ఆగస్టు 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ప్రారంభం




కరీంనగర్ టౌన్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి ) జోయాలుక్కాస్, ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్ ఆగస్టు 7, 2026 నుండి కరీంనగర్‌లోని ఉన్నతమ షోరూంలో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో తెలంగాణ ప్రజలను మంత్రముగ్ధులను చేయనుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన, వజ్రాభరణాలలో నైపుణ్యం, సొబగులు, సరికొత్త ఆవిష్కరణల అపురూప వేడుకను అందిస్తుంది. పెళ్లిళ్లకు వాడే అద్భుతమైన నగల సెట్ల నుండి నిత్యం ధరించే ఆధునిక ఆభరణాల వరకు, ఈ షోలో కాలాతీతమైన సంప్రదాయం, ఆధునికత కలగలిసిన ఆభరణాలు లభ్యమవుతాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఈ షో జరిగే పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ ఎం డి డాక్టర్ జోయ్ అలుక్కాస్ ఇలా అన్నారు:"బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాల శాశ్వతమైన ఆకర్షణకు మరియు ఆభరణాల రూపకల్పనలో మా పరిపూర్ణతకు నివాళి. తెలంగాణ మా ప్రయాణంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, మరియు పండుగల సమయంలో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, ప్రత్యేకత మరియు అత్యుత్తమ కళాత్మకతను ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది."ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రదర్శన సమయంలో 1 లక్ష రూపాయలు మరియు అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలు కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారుడికి ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది. ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును జోడిస్తుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీ వెంకటరమణ డాక్టర్ విజయలక్ష్మి విచ్చేశారు 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' ఆగస్టు 23, 2026 వరకు తెలంగాణలోని కరీంనగర్ షోరూంలో మాత్రమే జరుగుతుంది. సందర్శకులను వజ్రాల అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించడానికి ఆహ్వానిస్తున్నాము, ఇక్కడ ప్రతి ముక్క విలాసం, ప్రేమ మరియు కాలాతీతమైన ఆకర్షణ కథను చెబుతుంది.



# తల్లిపాలే శిశువుకు తొలి రోగనిరోధక రక్షణ: డా. మహేష్ రెడ్డి, డా. హర్ష



ముస్తాబాద్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్--అనురాధ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ శిశు వైద్య నిపుణులు డా. మహేష్ రెడ్డి, డా. హర్ష ముఖ్య అతిథులుగా హాజరై బాలింతలు, గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శిశువు జన్మించిన వెంటనే వచ్చే తొలి మూడు రోజుల ముర్రుపాలు (కొలస్ట్రం) తప్పనిసరిగా బిడ్డకు పట్టించాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని అందించే అమూల్యమైన ఆహారమని, ఒక టీకా ఇచ్చినంత రక్షణను కల్పిస్తాయని తెలిపారు. పుట్టిన శిశువుకు స్నానం ఎలా చేయాలి, తల్లిపాలను సరైన విధంగా ఎలా ఇవ్వాలి, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాల గురించి వివరించారు. ప్రతిరోజూ గుడ్డు, పాలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు వంటి పోషకాహారం తీసుకోవాలని, శిశువుకు స్నానం చేయించే ముందు నూనెతో మృదువుగా మర్దన చేయడం మంచిదని సూచించారు. మూఢనమ్మకాలను నమ్మి శిశువు బొడ్డు చుట్టూ వాతలు పెట్టడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని, పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లులకు బీపీ, షుగర్ వంటి సమస్యలు ఉన్నప్పటికీ వైద్యుల సూచనల మేరకు తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలకు ఎలాంటి వ్యాధులు సంక్రమించవని స్పష్టం చేశారు. తల్లిపాలు శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదల, మేధస్సు వికాసం, రోగనిరోధక శక్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి బిడ్డకు అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం తల్లులు, పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు డా. మహేష్ రెడ్డి, డా. హర్ష సమగ్రంగా సమాధానాలు ఇచ్చి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా. స్రవంతి, డా. రవళిక, డా. శ్రీకాంత్, ఆసుపత్రి సిబ్బంది, బాలింతలు, గర్భిణులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టూ టౌన్ పోలీసుల చాకచక్యం..కిడ్నాప్ కేసు ఛేదన

కరీంనగర్ క్రైం, ఆగస్టు 7, (ప్రజాజ్యోతి): అపహరణ, అక్రమ నిర్బంధం, బెదిరింపులు, దోపిడీకి పాల్పడిన ముగ్గురు నిందితులను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసును పోలీసులు సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారంతో శీఘ్రంగా దర్యాప్తు చేసి ఛేదించారు. టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు అమ్మిగల్ల ప్రశాంత్, అమ్మిగల్ల అంజయ్య, కావంపల్లి శ్రావణ్ కుమార్ బాధితుడి కమలాకర్ ను ఇంటి వద్ద నుంచి మాయమాటలు చెప్పి కారులో ఎక్కించుకుని వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లారు. అనంతరం అతడిపై శారీరకంగా దాడి చేసి, ప్రాణహాని కలిగిస్తామని బెదిరించారు. బాధితుడి సెల్‌ఫోన్‌ను బలవంతంగా స్వాధీనం చేసుకుని, ఫోన్‌పే మరియు క్రెడిట్ కార్డుల ద్వారా మొత్తం రూ. 52,009 నగదును అక్రమంగా తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం బాధితుడిని విడిచిపెట్టిన నిందితులు.. ఈ ఘటన గురించి ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించినట్లు



పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలను విశ్లేషించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ. 20,000 నగదు, మూడు మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన మహీంద్రా కారు స్వాధీనం చేసుకున్నారు. కేసును విజయవంతంగా ఛేదించిన కరీంనగర్ టూ టౌన్ పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.

# ఎల్లంపల్లి జలాలపై రాజకీయాలు తగవు: ప్రభుత్వ విప్

కథలాపూర్, ఆగస్టు 6(ప్రజాజ్యోతి): ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో రైతులకు సాగునీటి ఇబ్బందులు తీరనున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలోని వరద కాల్వ వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లంపల్లి జలాలను వరద కాల్వకు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం వస్తున్న నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టుదేనని, కాళేశ్వరం నీళ్లు కాదని స్పష్టం చేశారు. ఎండీఎస్ఏ సూచనల మేరకు మరమ్మతులు పూర్తైన తర్వాతే కాళేశ్వరం బ్యారేజీలను వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పీసీసీ తోట్ల అంజయ్య, మార్కెట్ చైర్మన్ నారాయణ రెడ్డి, హరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి నరసింహ రాజు



ఇల్లందకుంట, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి): ఇల్లందకుంట మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసింహ రాజు హాజరై జాతీయ జెండా గౌరవాన్ని ప్రతి ఇంటికీ చాటేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తి భావాన్ని ప్రతి కుటుంబంలో పెంపొందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల రమేష్, మండల ఉపాధ్యక్షులు చింతల ఐలయ్య, సామల కర్ణాకర్ రెడ్డి, మండల కార్యదర్శులు అసాల సుధాకర్, మురహరి గోపాల్, గడ్డి మహేష్, శ్రీపాల్ రెడ్డి, ఎలవేని శ్రీధర్, కిషన్ రెడ్డి, స్వామి దాసు, కొత్తూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబాన్ని ఆదుకోండి...

**– సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవారెడ్డి**



రామడుగు, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవారెడ్డి కోరారు. ఈ సందర్భంగా రామడుగు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన కొత్తూరు దుర్గయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నందున కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం త్వరగా తీసుకొని దుర్గయ్య కుటుంబానికి తక్షణ ప్రభుత్వపరంగా ఆ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందించడంతో పాటు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని కోరారు. నిరుపేద కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి వారికి అండగా నిలవాలని కోరారు. దుర్గయ్య కుటుంబానికి అవసరమైన సహాయం అంది వరకు సిపిఎం పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నరేష్ పటేల్, మండల కన్వీనర్ ప్రభాకర్, నాయకులు ఇమ్మానియేల్, ప్రకాష్, ఇషాక్ కుమార్ పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట వనరుల కేంద్రాన్ని సందర్శించిన ఖమ్మం విద్యాశాఖ అధికారులు

ఎల్లారెడ్డిపేట ఆగస్టు 7 ప్రజా జ్యోతి: ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఖమ్మం జిల్లాకు చెందిన విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సీఎం ఓ ప్రవీణ్ తిరుమలయపాలెం చెందిన మండల విద్యాధికారి బాబు రాజన్న సిరిసిల్ల జిల్లా యుడైస్ లో ప్రతిష్ట ఆప్ మధ్యాహ్న భోజన హాజరు పట్టికను ఆన్లైన్లో రాష్ట్రంలో కూడా మొదటి స్థానంలో ఉన్నందున ఎల్లారెడ్డిపేట మండల వనరుల కేంద్రాన్ని సందర్శించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గాలి పెల్లి కృష్ణ హరి జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ దొబ్బెదు హనుమాన్లు మండల వనరుల సిబ్బంది ఆకుల రోషిని లావణ్య రమేష్ ఉన్నారు

## రెండేళ్లలో 428 మందికి కంటి శస్త్రచికిత్సలు



**కొడిమ్యాల, ఆగస్టు 07,(ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ రెండో వార్షికోత్సవ వేడుకలు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సయ్య కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ రెండేళ్లలో 6,037 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 3,029 మందికి కంటి అద్దాలు అందించామన్నారు. 1,783 మందిని మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేయగా, 428 మందికి కంటి శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ టెక్నీషియన్ రవళి, అడ్మినిస్ట్రేషన్ మనెమ్మ, విజన్ సెంటర్ కోఆర్డినేటర్ నిఖిల్, ఆప్టికల్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



**కొడిమ్యాల, ఆగస్టు 07,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రసవించిన అరగంటలోపే శిశువుకు ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు ఎలాంటి ద్రవపదార్థాలు ఇవ్వకూడదన్నారు. ఆరు నెలల అనంతరం అనుబంధ ఆహారం అందిస్తూ రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. తల్లిపాలలో శిశువుకు అవసరమైన పోషకాలు, వ్యాధి నిరోధక శక్తి లభిస్తాయని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించి, ప్రీస్కూల్ పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమ, ఉపసర్పంచ్ నర్సయ్య, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు విజయ లక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్, ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

**ఎల్‌నినో ప్రభావం. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన,**



**ఎండపల్లి, ఆగస్టు 7, ప్రజాజ్యోతి** మండలంలోని శానబండ గ్రామంలో రైతులకు ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులు, ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె. మహేష్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని , వరికి బదులుగా మొక్కజొన్న, కందులు, పభుత్వం ప్రోత్సహిస్తున్న ఆయిల్‌పామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం పొందవచ్చని ఆయిల్ పా మ్ సాగు విధానం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, శాస్త్రీయ సాగు పద్ధతు లపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదం భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారి సందీ ప్,రైతులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఈవీ సాంకేతికతపై శిక్షణ శిబిరం ముగింపు



**జగిత్యాల, ఆగస్టు 07,(ప్రజాజ్యోతి):**మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో మ్యాథ్‌వర్క్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఆర్కాన్స్ ఇన్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించిన 'మ్యాట్‌ల్యాబ్, సిమ్యులింక్ ఉపయోగించి ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ'పై రెండు రోజుల శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసింది. రెండో రోజు మ్యాథ్‌వర్క్స్--ఆర్కాన్స్ అప్లికేషన్ ఇంజినీర్ పొన్నగంటి చందన విద్యార్థులకు విద్యుత్ వాహన సాంకేతికతపై శిక్షణ ఇచ్చారు. బిఎల్డిసి, పిఎంఎస్ఎం మోటార్ల సిమ్యులేషన్, బ్యాటరీ మోడలింగ్, బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, మోటార్ నియంత్రణ, పవర్ ఎలక్ట్రానిక్ కన్వర్టర్లు, ఎలక్ట్రిక్ వెహికల్ మోడలింగ్ తదితర అంశాలను 'మ్యాట్‌ల్యాబ్, సిమ్యులింక్ ద్వారా ప్రాక్టికల్‌గా వివరించారు. బ్యాటరీ ఛార్జింగ్, డిశ్చార్జింగ్, ఎస్ఓసి, సెల్ బ్యాలెన్సింగ్, థర్మల్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. నర్సింహ, వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్, ఈఈఈ విభాగాధిపతి సి. రాధాచరణ్ వనరుల వ్యక్తి చందనను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అనంతరం విద్యార్థులకు ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సి. రాధాచరణ్, డా. జగదీష్‌కుమార్, డా. సంగీత, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి :: జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత



**జగిత్యాల, ఆగస్టు 7 ప్రజాజ్యోతి.** జిల్లాలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సమన్వయ సమావేశంలో ఏర్పాట్ల పై శాఖల వారీగా సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహణ ఏర్పాట్ల పై ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వేడుకల ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, విశిష్ట అతిథులు, అధికారులు, విద్యాంస్థలు, ప్రజలు సౌకర్యవంతంగా పాల్గొనేలా కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేదిక, జాతీయ పతాకావిష్కరణ, పరేడ్, ముఖ్య అతిథి సందేశం, సాంస్కృతిక కార్యక్రమాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను ప్రజలకు చేరువ చేసేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆకర్షణీ యమైన ప్రదర్శన శకటాలు (టేబ్లోలు), అవగాహన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తమ విభాగం అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రతిబింబించేలా శకటాలు, ప్రదర్శనలు రూపొందించాలని తెలిపారు. అలాగే ఉత్తమ ప్రదర్శనలు, వినూత్న శకటాలు, ఆకర్షణీయమైన స్టాల్స్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణలో పాల్గొనే ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జిల్లాకు ఆదర్శంగా నిలిచేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శిశువుకు తల్లిపాలే శ్రీరామరక్ష

### – పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలి : వైద్యసిబ్బంది

**రాయికల్,ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** శిశువు ఆరోగ్యవంతంగా ఎదగడానికి తల్లిపాలే అత్యుత్తమ ఆహారమని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. తల్లిపాలు శిశువుకు రక్షణ కవచంలా పనిచేస్తాయని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత పై రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. ప్రతి గర్భిణి ప్రసవం అనంతరం పుట్టిన గంటలోపే శిశువుకు ముర్రుపాలు (కొలస్ట్రం) పట్టించాలని సూచించారు. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని, శిశువును అనేక రకాల అనారోగ్యాల నుంచి కాపాడుతుందని వివరించారు. ముర్రుపాలను శిశువుకు పట్టించకపోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గే అవకాశం ఉందన్నారు. అలాగే శిశువు పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని, ఇతర ఆహార పదార్థాలు, నీరు కూడా ఇవ్వకూడదని సూచించారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు పోషక విలువలు కలిగిన అదనపు ఆహారాన్ని క్రమంగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు జుంబర్తి జమున, నాగెల్లి రమాదేవి, మండల నిషిత సిబ్బంది, ఆయాలు, ఆశా వర్కర్లు మమత, నాగిరెడ్డి లత, లావణ్య, వీఓఏలు కవిత, రజియా, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా నుంచి తొలగించే ప్రతి పేరును రాజకీయ పార్టీల బీ.ఎల్.ఏ.లు పరిశీలించాలి

**– జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**– జిల్లాలో 89.56 శాతం ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి.**

**– ఆగస్టు 17న ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటరు జాబితా విడుదల.. సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ**



**జగిత్యాల, ఆగస్టు 7, ప్రజాజ్యోతి.** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటరు జాబితా నుంచి తొలగించే ప్రతి పేరును రాజకీయ పార్టీల బీ.ఎల్.ఏ.లు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన ఎస్ఐఆర్ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో మొత్తం 7,21,032 మంది ఓటర్లలో ఇప్పటివరకు 6,45,737 మంది ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేయడం ద్వారా 89.56 శాతం ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో 13,885 మంది మరణించిన ఓటర్లు, 47,142 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు, 2,482 మంది గుర్తించలేని (అన్‌ట్రేసబుల్) ఓటర్లు, 11,234 మంది ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో నమోదైన ఓటర్లు గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం ప్రతి పోలింగ్ స్టేషన్‌లో సగటున 50 నుంచి 100 మంది వరకు ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉన్నందున, రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు తొలగింపునకు గురవుతున్న ప్రతి పేరును పరిశీలించి సంబంధిత రికార్డులపై సంతకాలు చేయాలని సూచించారు. బిఎల్‌వోలు, బిఎల్ఏలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన ఓటరు జాబితా సిద్ధమవుతుందని అన్నారు. జిల్లాలో సుమారు 43 వేల మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించినప్పటికీ మ్యాపింగ్ లింక్ అందుబాటులో లేకపోవడంతో, వారికి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదైనా ఒకటి సమర్పిస్తే వారి పేర్లను ఓటరు జాబితాలో చేర్చేందుకు అవకాశం కల్పిస్తామని వివరించారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లను విభజిస్తూ జిల్లాలో 21 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటును ప్రతిపాదించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని, సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తామని, వాటిని అక్టోబర్ 15 నాటికి పరిష్కరించి అక్టోబర్ 19న భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటరు జాబితా పరిశీలనలో చురుకుగా పాల్గొని, బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత, ఆర్.డి.ఓ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎంఆర్పీకి మించి ఎరువుల విక్రయిస్తే చర్యలు

**– ఎరువుల దుకాణాల తనిఖీలో వ్యవసాయ అధికారి అక్షిత హెచ్చరిక**



**బుగ్గారం, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి ):** ఎరువులను గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్పీ) కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి అక్షిత హెచ్చరించారు. బుగ్గారం మండలంలోని బుగ్గారం, గోపులాపూర్ గ్రామాల్లోని పలు ఎరువుల దుకాణాలను ఆమె శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రశీదు పుస్తకాలను పరిశీలించారు. నిల్వలో ఉన్న ఎరువులు అధీకృత సంస్థల నుంచే సరఫరా అయ్యాయా లేదా అనే విషయాన్ని తనిఖీ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డీలర్లకు సూచించారు. ఎరువుల ధరల పట్టికను దుకాణాల ముందు స్పష్టంగా ప్రదర్శించాలని, ఎంఆర్పీకి మించి ముఖ్యంగా డీఏపీ ఎరువులను విక్రయించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, యూరియా విక్రయాలను తప్పనిసరిగా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే నిర్వహించాలని డీలర్లకు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల సరఫరా కొనసాగించాలని సూచించారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**రాయికల్, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్ అన్నారు. ఉపాధ్యాయ,విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నాలుగు దశల ఆందోళన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తాట్లవాయి కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లలో 11వ పీఆర్సీని వెంటనే అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను విడుదల చేయడం, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం, విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించడం ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, శ్రీధర్, హరీష్, సుజాత, నరేష్, రాజేష్, జాఫర్, సతీష్, ప్రతాప్, అనిల్, కృష్ణవేణి, అనిత, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడం బోనాల వేడుకల్లో 'క్యాచ్ ది రైన్'పై ప్రత్యేక అవగాహన



**మెట్‌పల్లి, ఆగస్టు 7, ప్రజా జ్యోతి:** ఆషాడం బోనాల పండుగ సందర్భంగా మెట్‌పల్లి శ్రీ మహాలక్ష్మమ్మ దేవాలయ ప్రాంగణంలో మెట్‌పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో "క్యాచ్ ది రైన్" (వర్షపు నీటిని ఒడిసిపట్టుకుందాం) ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ప్రజలకు సూచించారు. వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా ఇంకుడు గుంతల్లోకి మళ్లించడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, భవిష్యత్ తరాలకు మంచినీటి కొరత లేకుండా చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నీటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ వర్షపు నీటి సంరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రాంగణంలో వనమహోత్సవం



**మెట్‌పల్లి, ఆగస్టు 7, ప్రజా జ్యోతి:** మెట్‌పల్లిలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన వాతావరణంతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, డీఎస్పీ రాములు, సీఐ సురేష్ బాబు, ఎస్సై కిరణ్ కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన మండల మోర్చా అధ్యక్షులకు సన్మానం



మేడిపల్లి, ఆగస్టు 7: ప్రజాజ్యోతి భారతీయ జనతా పార్టీ మేడిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన వివిధ మోర్చాల మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. మండల అధ్యక్షుడు చిట్యాల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మేదరి శ్యామ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాచర్ల హనువాడ్లు, యువమోర్చా అధ్యక్షుడు దాసరి రఘు, మహిళా మోర్చా అధ్యక్షురాలు సల్ల రజితతో పాటు వివిధ మోర్చాల ప్రధాన కార్యదర్శులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జోగినపల్లి సర్పంచ్ తిరుపతి రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధు, ఫ్యాక్స్ చైర్మన్ నాగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన బాధ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తా



కథలాపూర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి): భారతీయజనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనను నియమించినందుకు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మీ నరసయ్య, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎంపీ అరవింద్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపన్నతో పాటు పార్టీ నాయకత్వానికి కొడిపెల్లి గోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లుగా జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా సేవలందించిన తాను, కొత్త బాధ్యతల్లో రాష్ట్ర రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని రైతాంగ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి పోరాటం చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సామూహిక లైంగిక దాడి కేసును చేదించిన పోలీసులు

- నలుగురు నిందితుల అరెస్ట్



మల్యాల, ఆగస్టు 7 ప్రజా జ్యోతి : మల్యాల మండలం నూకపల్లి డబుల్ బెడ్‌రూం కాలనీలో మహిళపై సామూహిక లైంగిక దాడి, బెదిరింపుల కేసును పోలీసులు శుక్రవారం ఛేదించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నలుగురు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. బాధితురాలు మరో వ్యక్తితో సన్నితంగా ఉన్న వీడియోను పలువురికి పంపిస్తామని ప్రధాన నిందితులు శివరాత్రి నరేష్, గుర్రం శ్రీకాంత్ బాధితురాలిని బెదిరించి లైంగిక దాడికి పాల్పడగా, మారవేని మల్లేష్, గుర్రం అంజయ్య సహకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి ఇన్నోవా క్రిస్టా కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితులిద్దరిపై ఇప్పటికే మల్యాల పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్లు ఉన్నట్లు మల్యాల సీఐ ఎం. రాజ్‌కుమార్ తెలిపారు.

# సమాచార కమిషన్ ఖర్చులపై ఆర్టీఐ దరఖాస్తు

**– ఈ-పంచాయతీ ఆపరేటర్ నిధుల వివరాలు కోరిన చుక్క గంగారెడ్డి**



బుగ్గారం, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి ):తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌కు వెళ్లిన పేరుతో చేసిన ఖర్చులు, ఈ-పంచాయతీ ఆపరేటర్ జీతాల పేరుతో మళ్లించిన నిధుల వివరాలను వెల్లడించాలని కోరుతూ సీనియర్ ఆర్టీఐ కార్యకర్త, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి శుక్రవారం బుగ్గారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద వేర్వేరు దరఖాస్తులు సమర్పించారు. 2019 జనవరి 1 నుంచి మండలంలోని 11 గ్రామ పంచాయతీల నుంచి ఈ-పంచాయతీ ఆపరేటర్ పేరుతో ఎంపీవో, ఎంపీడీవో కార్యాలయాలకు మళ్లించిన నిధులు, ఆపరేటర్లకు చెల్లించిన వేతనాల వివరాలను ఆధారాలతో సహా ఇవ్వాలని కోరారు. అలాగే 2026 జూలై 14న తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ విచారణకు సంబంధం లేకున్నా బుగ్గారం ఎంపీవో బింగి సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్బర్ హాజరుకావడానికి గల కారణాలు, ఆ ప్రయాణ ఖర్చుల వివరాలు, వాటి చెల్లింపుల ప్రతులు అందించాలని ఆర్టీఐలో విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ లెక్కల్లో సమాచార కమిషన్ పేరుతో నమోదు చేసిన ఖర్చులు, 2025 డిసెంబర్ 1 నుంచి వచ్చిన నిధులు, వాటి వ్యయ వివరాలను కూడా కోరారు. గ్రామసభలో భూకబ్జాల నివారణ, బస్ షెల్టర్, డ్రైనేజీల నిర్మాణం, ప్రభుత్వ భవనాల పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరారు. అంగన్‌వాడీ కేంద్రం, మహిళా సమాఖ్య భవనాలకు స్థలాలు కేటాయించాలని, రహదారుల విస్తరణకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీఐ దరఖాస్తు సమర్పించే సమయంలో ఫోటో తీసేందుకు కోరగా ఎంపీడీవో సుమంత్ నిరాకరించారని చుక్క గంగారెడ్డి ఆరోపించారు.

# చిన్నారుల సంక్షేమమే అభివృద్ధికి పునాది:

**– ఆది శ్రీనివాస్**

**– కరువుపై స్వార్థ రాజకీయాలు వద్దని హితవు**

మేడిపల్లి/భీమారం, ఆగస్టు 7 ప్రజా జ్యోతి: చిన్నారుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాదని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించిన ఆయన వల్లంపల్లిలో నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించి, రూ. 10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మేడిపల్లి మండలంలోని 22 మంది లబ్ధిదారులకు రూ. 22.02 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి చెక్కులు, 25 మందికి రూ. 19 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం భీమారం మండలంలోని 20 మంది అర్హులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. రంగాపూర్ వరద కాల్వ వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కరువు పరిస్థితులను కొందరు స్వార్థ రాజకీయాలకు వాడుకుంటున్నారని విమర్శించిన ఆయన, జీవన్ రెడ్డి, కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించే ఆరోపణలు మానుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రభుత్వం వరుణ యాగాలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిందని, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రైతుల్లో ఆనందం నెలకొందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిపుణుల సూచనలు, అధికారుల నివేదికల ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం "చేనేత" కళ...!

రాయికల్, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి) భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచింది "చేనేత" కళ అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు. శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుంచే మన దేశంలో మగ్గాల ద్వారా చేనేత ఉత్పత్తి జరిగిందని మొదట్లో ఈ విధానంతో వస్త్ర ఉత్పత్తికి చాలా సమయం పట్టేదన్నారు. ఇంగ్లాండ్ కు చెందిన జాన్ కే 1733 లో ప్లై షటిల్ ను కనిపెట్టాక మగ్గం ద్వారా వస్త్రాల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరిగింది అన్నారు. 1801 లో జోసెఫ్ ఎం జాకార్డ్ పెద్ద డిజైన్లు రూపొందించే పరికరాన్ని తయారు చేయగా ప్రస్తుతం చేనేత రంగంలో ఉపయోగిస్తున్నారని ఆ పరికరాన్ని జాకార్డ్ గా పిలువ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి ఆడెపు నర్సయ్య, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, ఉపాధ్యక్షులు సింగని సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్, కోశాధికారి బొమ్మకంటి నవీన్, సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్, మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

:అదనపు కలెక్టర్ బి.ఎస్. లత

అధికారులు సమన్వయంతో, నిబద్ధతతో ఏర్పాట్లు చేయాలని ఆదేశం

జిల్లాకు ఆదర్శంగా నిలిచేలా వేడుకలు జరగాలి

కలెక్టరేట్‌లో అధికారులతో ముందస్తు సమీక్షా సమావేశం



**జగిత్యాల టౌన్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లాలో ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. లత ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో వేడుకల ముందస్తు ఏర్పాట్లపై ఆమె సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ఎక్కడా ఎలాంటి లోపాలకు తావుండక ూడదని స్పష్టం చేశారు. వేడుకల ప్రాంగణంలో ప్రజాప్రతినిధు లు, స్వాతంత్ర్య సమరయోధులు, విశిష్ట అతిథులు, విద్యార్థులు మరియు ప్రజలకు తగిన కూర్చునే వసతి కల్పించాలన్నారు. జాతీయ పతాకావిష్కరణ, పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక భద్రత మరియు ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో అన్ని విభాగాలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా, ఉత్తమ ప్రదర్శనలు, వినూత్న శకటాలు (టేబ్లోలు), ఆకర్షణీయమైన స్టాల్స్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ తమ విభాగం అమలు చేస్తున్న వినూత్న పథకాల ఫలితాలు ప్రతిబింబించేలా శకటాలను రూపొందించాలన్నారు. వేడుకల నిర్వహణలో పాల్గొనే ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించి, ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జగిత్యాల జిల్లాకు ఆదర్శంగా నిలిచేలా విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌నినో ఎఫెక్ట్: వరి వద్దు.. ప్రత్యామ్నాయ పంటలే ముద్దు!

– జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల టౌన్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎల్‌నినో ప్రభావం తీవ్రం కానున్నందున రైతులు వరి సాగు విరమించుకుని, ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. వాతావరణ అంచనాల ప్రకారం వర్షాలు తగ్గి, చెరువులు, భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందన్నారు. జిల్లాలోని 1,010 చెరువులలో కేవలం 268 మాత్రమే నిండి ఉన్నాయని, భూగర్భ జలమట్టం ఇప్పటికే 1.12 మీటర్లు పడిపోయిందని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిని తాగునీటికే ప్రాధాన్యతగా కేటాయించాల్సి వస్తుందని, అందుకే రైతులు కొత్తగా వరినాట్లు వేయడం పూర్తిగా ఆపేయాలని స్పష్టం చేశారు. దీనికి బదులుగా తక్కువ నీటి అవసరమున్న కందులు, పెసర, మినుములు, ఆముదం, జొన్న, సజ్జలు మరియు తేమ ఉన్న ప్రాంతాల్లో మొక్కజొన్న పంటలను సాగు చేయాలని కోరారు. విత్తనాలు, సాంకేతిక సలహాల కోసం రైతులు వెంటనే తమ పరిధిలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలకు టీవీ విరాళం



**కోరుట్ల రూరల్, ఆగస్టు 7(ప్రజా జ్యోతి)** కోరుట్ల మండలం కల్లూరు గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో రాచమడుగు శ్రీనివాస్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని రైల్వే వాకర్స్ అసోసియేషన్, ఇండోర్ స్టేడియం కోరుట్ల ఆధ్వర్యంలో కల్లూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు టీవీని విరాళంగా అందజేశారు. విద్యార్థులకు విద్యాపరమైన కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలను మరింత సులభంగా అందించేందుకు ఈ టీవీ ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనం కోసం సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పాఠశాల సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరేశం, పాఠశాల సిబ్బంది, సర్పంచ్ లత రమేష్, మాజీ సర్పంచ్ అంజయ్య, రైల్వే వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొడాల నారాయణ గౌడ్, కార్యదర్శి రాచమడుగు శ్రీనివాస్ రావు, కోశాధికారి అన్నమనేని సతీష్ రావు, బెజ్జంకి శ్రీనివాస్ రావు, బండ రాజవీర్, వి. రాజేశ్వర్ రావు, మండలోజు రవీందర్, పి. కిషోర్, కె. తిరుమల్, ఇల్లెందుల రాజేందర్, పి. లక్ష్మీనారాయణ, బెల్లాల సత్యనారాయణ, సాదుల ప్రదీప్, పి. శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. రాచమడుగు శ్రీనివాస్ రావుకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు భరోసా: మంత్రుల వెల్లడి






**జగిత్యాల టౌన్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగును మరింత విస్తరించకుండా ప్రత్యామ్నా య పంటల వైపు మళ్లేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు మరియు సిఎస్ సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అధికారులు పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వాతావరణ శాఖ అంచనాల ప్రకారం వం-ర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగు పెంచకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. మరో 15 రోజుల పాటు ప్రాజెక్టుల నీటి మట్టాలను సమీక్షించిన తర్వాతే సాగునీటి విడుదలపై తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం 16 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని, ఆగస్టు 15 నుంచి 1.05 కోట్ల కుటుంబాలకు తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమవుతుందని వెల్లడించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 35 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, ఇది మరింత పెరగకుండా కంది, పెసర, మినుములు వంటి పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించాలని ఆదేశించారు. భవిష్యత్తులో విద్యుత్ సరఫరాపైనా ప్రభావం ఉండే అవకాశమున్నందున నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. సిఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కనీసం 15 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్, పప్పుధాన్యాలు, కూరగాయలు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలన్నారు. వనమహోత్సవం మొక్కలను సంరక్షించాలని, కొత్త చేయూత పెన్షన్ల జాబితాను సిద్ధం చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి వారం తప్పనిసరిగా మండల ప్రజావాణి నిర్వహించాలని స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 1,95,511 ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగిందని, రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేందుకు వ్యవసాయ శాఖ ద్వారా విస్తృత అవగాహన కల్పిస్తున్నామని నివేదించారు. పాఠశాల విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.